# తెలంగాణ పల్లెలు

## వర్గ సామాజిక విశ్లేషణ



ప్రచురణ: సుందరయ్య విజ్ఞాన కేంద్రం
తెలంగాణ రైతు సంఘం
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# విషయసూచిక


ముందుమాట ........................................................ 6

పరిచయం ........................................................ 10

పరిశోధనా పద్ధతి........................................................ 21

1. గంగదేవిపల్లె........................................................ 29

2. జమిస్తాపూర్ ........................................................ 79

3. నందారం ........................................................ 118

4. రాయిపల్లి డి ........................................................ 164

5. విప్పలమడక........................................................ 203

6. వెంకేపల్లి........................................................ 242

# పరిచయం

**ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి**

విశ్రాంత ఆచార్యులు, అర్థశాస్త్రజ్ఞులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం

**భా**రత వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల గురించి సుదీర్ఘ చర్చలు జరిగాయి. జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ సంబంధాల తీవ్రత వేర్వేరు మోతాదుల్లో ఉందన్న విషయాన్ని కూడా పరిశోధకులు స్థూలంగా అంగీకరిస్తున్నారు. ఆయా ప్రాంతాల భౌగోళిక నిర్దిష్టతలు, ప్రత్యేకతలను బట్టి పెట్టుబడిదారీ సంబంధాల తీవ్రత వేర్వేరు మోతాదుల్లో ఉంది. వ్యవసాయంలో పెట్టుబడిదారీ సంబంధాల ప్రవేశం గురించిన మార్క్సిస్టు అవగాహనతో చూసినపుడు మన దేశంలో జరుగుతున్న మార్పు ఆ కోణంలో లేదు. ఇక్కడ వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు అంటే ప్రధానంగా సరుకుల ఉత్పత్తి, కార్మికవర్గేతర శ్రామిక సంబంధాల కొనసాగింపుల్లో కొన్ని మార్పులుగా మాత్రమే పరిగణించాలి. ఆయా ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న ఈ తరహా మార్పులు వాటి చారిత్రక, ప్రాంతీయ, వ్యవసాయక, సాంస్కృతిక పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. వలస పాలనా కాలంలో భారత వ్యవసాయక రంగాన్ని వలస పాలకుల అవసరాలు తీర్చేందుకు అవసరమైన సరుకుల ఉత్పత్తి స్థావరంగా మార్చుకున్నారు. స్వాతంత్ర్యానంతరం దేశీయ అవసరాలు నేపథ్యంలో వ్యవసాయ రంగం ప్రభుత్వ కనుసన్నల్లో నడిచింది. తాజా దశలో నయా ఉదారవాద ప్రపంచీకరణతో విచ్చలవిడిగా పెరిగిన ప్రపంచ వాణిజ్యం, ద్రవ్య సంబంధాల చొరబాటుకు వ్యవసాయ రంగం కేంద్రంగా మారింది. ఈ ముప్పేట పరిణామాలు వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ సంబంధాలకు భారతీయ లక్షణాలను జోడించాయి.

భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆహారోత్పత్తులు ప్రధానంగా వాణిజ్య సరుకుల్లాగానే సాగు చేయటం ఒక ప్రధాన లక్షణంగా మారింది. స్వాతంత్ర్యానంతర ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా వ్యవసాయానికి అవసరమైన ఉత్పత్తి, ఉత్పాదకాలు, పరపతి వంటి కీలక అంశాలన్నింటిలో మార్కెట్ సంబంధాల చొరబాట్లు వేగవంతమయ్యాయి. వ్యవసాయ సంబంధాలు కూడా ఈ తరహా మార్కెట్ ప్రభావం పరిధిలోకి రావల్సిన పరిస్థితి తలెత్తింది. తీవ్రమవుతూ వచ్చింది. దేశంలో పలు ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో ఉత్పాదక శక్తులు వేగంగా అభివృద్ధి చెందాయి. సాగునీటి వనరుల విస్తరణ, ఎరువులు, రసాయనిక మందులే ఇంధనాలుగా హరిత విప్లవం పురోగమించిన కాలంలోనే వ్యవసాయరంగంలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందటాన్ని గమనించాలి. పంట రుణాలు వ్యవసాయ సంబంధాలను మార్కెట్ సంబంధాలుగా మార్చటంలో కీలక పాత్ర పోషించాయి. పంటల దిగుబడికయ్యే ఖర్చులో ఎక్కువ మొత్తం ఉత్పాదకాలపై పెట్టే ఖర్చే. అయితే వ్యవసాయ రంగంలో విస్తరించిన మార్కెట్ సంబంధాలు (ఉత్పత్తి, ఉత్పాదకాలు, పంట రుణాలు, సాగునీటి వనరులపై పెట్టుబడి) పరస్పర పోటీ స్వభావంతో కూడిన వాతావరణంలో ముందుకొచ్చినవి కావు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పరిశ్రమల లాభదాయకతే ప్రమాణంగా విధానాలు అమలు జరిగాయి. దాంతో భారతదేశపు వ్యవసాయక పెట్టుబడిదారీ వ్యవస్థలో పోటీకి అవకాశం లేని ఏకపక్ష వాణిజ్యీకరణ ఒక లక్షణం. రైతాంగాన్ని పెట్టుబడిదారీ రైతులు, వేతన కార్మికులుగా విభజించటం ఈ దేశపు వ్యవసాయరంగంలో ప్రవేశించిన పెట్టుబడిదారీ సంబంధాల మరో లక్షణం. అయితే రైతాంగంలో చోటు చేసుకున్న ఈ వ్యత్యాసం మార్క్సిస్టు అవగానహనలో కనిపించే వ్యత్యాసం వంటిది కాదు. మరో రకంగా చెప్పాలంటే భారత వ్యవసాయక రంగంలో కనిపించే వర్గాలు బీరకాయపీచులాగా పాత కొత్తల మధ్య పెనవేసుకున్న వర్గాలే తప్ప పశ్చిమ దేశాల్లో కనిపించేలా స్పష్టమైన విభజన కలిగిన వర్గాలు కాదు. మార్క్సిస్టు అవగాహన ప్రకారం వ్యవసాయ రంగంలో ఏర్పడిన మిగులు విలువే కాలక్రమంలో పారిశ్రామిక పెట్టుబడిగా రూపాంతరం చెందుతుంది. కానీ భారతదేశంలో ఉనికిలోకి వచ్చిన పారిశ్రామిక పెట్టుబడి కేవలం వ్యవసాయ రంగంలో ఏర్పడ్డ మిగులుపైనే ఆధారపడి ఏర్పడింది కాదు. సామాజిక వనరులపై వారసత్వంగా సిద్ధించిన ఆధిపత్యం ధనిక రైతుల స్వంతం. దానికి తోడు మార్కెట్‌పై పట్టు సాధించటం ద్వారా కూడా వ్యవసాయంలోకి అదనపు పెట్టుబడులు చొప్పించగలిగారు. అధిక దిగుబడి సాధించగలిగారు. వ్యవసాయోత్పత్తులను మెరుగైన ధరలకు అమ్ముకోవటం ద్వారా ఎక్కువ లాభాలు సంపాదించుకోగలిగారు. దీనికి భిన్నంగా చిన్న సన్నకారు రైతులు జీవిత కాలం అప్పులతోనే ఏరువాక సాగిస్తారు. అప్పు ఇచ్చిన

# గంగదేవిపల్లె

ఉత్తర తెలంగాణ, వరంగల్ జిల్లాలో వరంగల్- నర్సంపేట రహదారిమీద గంగదేవిపల్లె గ్రామం వుంది. మండల కేంద్రం గీసుకొండకు ఇది 12కి.మీ. దూరంలో వుంది. బస్ సౌకర్యంతో పాటు ఆటోలు రవాణా సాధనాలుగా వున్నాయి. ఈ గ్రామానికి పోస్టాఫీసు, విద్యుత్ సౌకర్యం, రక్షిత మంచినీటి పథకం, పంచాయితి భవనం, మాధ్యమిక, వున్నత పాఠశాలలు, రేషన్ దుకాణం, అంగన్‌వాడీ కేంద్రం వున్నాయి. గ్రామానికంతా సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు నిర్మించబడ్డాయి. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన నిషేధం. మద్యం అమ్మకూడదు. ప్రజోపయోగ కార్యక్రమాలను పర్యవేక్షించటానికి పంచాయతీ అధ్వర్యంలో అనేక కమిటీలు పని చేస్తున్నాయి. పలుమార్లు ఆదర్శ గ్రామంగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్న గ్రామం యిది.

గ్రామజనాభా 1181. అందులో స్త్రీలు 586మంది, పురుషులు 595మంది. అంటే లైంగిక నిష్పత్తి 985. కాని దీనికంటే రాష్ట్ర లైంగిక నిష్పత్తి మెరుగ్గా (988) వుంది. 16 నుండి 40వరకు వయసున్నవారు యువతీ, యువకులు అనుకుంటే అలాంటి వారు జనాభాలో సగం మంది (50%) వున్నారు.

గ్రామంలో 66శాతం అక్షరాస్యత వుంది. జిల్లా సగటు అక్షరాస్యతకంటే ఇది ఒక్క శాతం మాత్రమే ఎక్కువ. ఎస్టీలలో అక్షరాస్యత 55శాతం మాత్రమే వుంది. అత్యధిక కుటుంబాలు గల బిసిలలో 66.32శాతం అక్షరాస్యత వుండగా, అది ఒసిలలో 69శాతం వుంది. స్త్రీ,పురుష అక్షరాస్యతల్లో తేడా ఎక్కువగా వుంది. ఆదర్శ గ్రామమైనా స్త్రీల అక్షరాస్యతలో చాలా వెనకబడి వుంది. గ్రామంలో 89శాతం కుటుంబాలకు స్వంత

యిళ్లు, 76శాతం కుటుంబాలకు పక్కా యిళ్లు వున్నాయి. అంటే యీ గ్రామంలో గృహవసతి బాగానే వుందని చెప్పాలి. వాహనాల విషయంలో కూడా ఈ గ్రామం ముందే వుంది. గ్రామంలో 178 సైకిళ్లు, 9 స్కూటర్లు, 99 మోటారు సైకిళ్లు వున్నాయి. అంటే స్కూటర్లు, మోటారుసైకిళ్లు గ్రామంలో మూడవ వంతు కుటుంబాలకంటే ఎక్కువ కుటుంబాలకే వున్నాయి.

**సామాజిక పొందిక :** గ్రామంలో మొత్తం 297 కుటుంబాలు వుంటే వాటిలో అత్యధికంగా 90శాతం బిసి కుటుంబాలు వున్నాయి. మిగిలిన 10శాతం కుటుంబాలలో 6శాతం ఒసిలు, 3శాతం గిరిజనులు, ఒకశాతం ఎస్సీ కుటుంబాలు వున్నాయి. కులాల వారీగా పరిశీలిస్తే లక్కమారి కాపు కుటుంబాలు అత్యధికంగా 113వున్నాయి. తరువాత యాదవ కులానికి చెందిన కుటుంబాలు ఎక్కువగా 67 వున్నాయి. మున్నూరు కాపులు 38, 27 పద్మశాలి కుటుంబాలు, మిగిలినవి గౌడ 3, రెడ్డి 12, వడ్డెర 4, రజక 3, సుగాలి 2, ఎరుకల 6, వైశ్య1. 21కుటుంబాల సమాచారం లేదు. భూమి, ఆస్థుల రీత్యా లక్కమారి కాపులు, మున్నూరు కాపులే ఆధిక్య కులాలుగా కనిపిస్తున్నాయి.

**ఆర్థిక తరగతులలో సామాజిక తరగతుల పొందిక :** సేకరించిన సమాచారం ప్రకారం ఈ గ్రామంలో భూస్వాములు లేరు. మొత్తం కుటుంబాలలో ధనిక రైతు కుటుంబాలు 19(6%) వున్నాయి. కాని మధ్య తరగతి, చిన్నకారు, సన్నకారు రైతు కుటుంబాలు ఎక్కువగా వున్నాయి. మధ్య తరగతి రైతు కుటుంబాలు 53(18%), చిన్నకారు రైతు కుటుంబాలు 45(15%), సన్నకారు రైతు కుటుంబాలు 47(16%) వున్నాయి. 19మంది ధనిక రైతులలో 15బిసి కుటుంబాలు, 4ఒసి కుటుంబాలు: 53మధ్య తరగతి రైతు కుటుంబాలలో 49బిసి, 4ఒసి కుటుంబాలుబీ 45చిన్నకారు రైతు కుటుంబాలలో 42బిసి, 3ఒసి కుటుంబాలుబీ 47సన్నకారు రైతు కుటుంబాలలో 45బిసి, 2ఒసి కుటుంబాలు వున్నాయి. ధనిక రైతుల్లో ఒ.సి. కుటుంబాలు, వారి కుటుంబాల దామాషాను మించి వున్నాయి. అంటే, ఒసి కుటుంబాలలో ధనిక రైతులు 22శాతం వుండగా, బిసి కుటుంబాలలో ధనిక రైతులు 6శాతం మాత్రమే వున్నారు. కాని మిగిలిన రైతు కుటుంబాలలో బిసిలు, ఒసిలు దాదాపు వారి, వారి కుటుంబాల నిష్పత్తిలోనే వున్నారు. బిసి, ఒసిలు అన్ని తరగతుల రైతాంగంలోనూ వున్నారు. అంటే, ఒసిలలోనే కాక బిసిలలో కూడా ధనిక రైతుల నుండి సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల వరకు అన్ని ఆర్థిక తరగతులు వుండటమే గాక వారి మధ్య వర్గ వ్యత్యాసాలు కూడా బలంగానే వున్నాయి. అంతేకాదు ఒసి, బిసిలు అన్ని తరగతులలో వుండగా యస్సి, యస్టి కుటుంబాలలో

# జమిస్తాపూర్

మహబూబ్‌నగర్‌జిల్లా (ప్రస్తుతం నాగర్‌కర్నూల్‌జిల్లా), తెల్కపల్లి మండలంలో జమిస్థాపూర్ గ్రామం వుంది. నాగర్‌కర్నూల్ పట్టణానికి 15 కి.మీలు, మండలకేంద్రానికి 20 కి.మీల దూరంలో వున్నది. గ్రామానికి ఆర్‌టిసి బస్సు ఉన్నప్పటికీ ప్రధానంగా ప్రయాణం ఆటోల ద్వారానే సాగుతుంది. ఒక ఆర్‌ఎంపి డాక్టరు పక్క గ్రామం నుండి వస్తాడు. గ్రామంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు వున్నాయి. హైస్కూల్ చదువులకు ప్రక్క గ్రామం కారువంగకు, కాలేజీ చదువులకు నాగర్‌కర్నూల్ పట్టణానికి వెళ్ళాలి. గ్రామానికి కాన్వెంట్ స్కూల్ బస్సులు పట్టణం నుండి వస్తున్నాయి.

గ్రామజనాభా 807. అందులో స్త్రీలు 48శాతం, పురుషులు 52శాతం వున్నారు. వెనుకబడిన తరగతులు (90)44శాతం, ఎస్సీ (60)38శాతం, ఓసీ (28)17శాతం, ఎస్టీలు ఒక కుటుంబం వుంది. ముస్లింలు 2శాతం పోను మిగిలిన వారు హిందువులే. గ్రామంలోని 179 కుటుంబాలలో కులాలవారీచూస్తే (60)34శాతం కుటుంబాలతో మాదిగలు మొదటి స్థానంలో వున్నారు. కురుమలు (25)14శాతం, రెడ్లు (19), బోయలు (20)11శాతం, పది శాతంలోపు ముదిరాజ్‌లు(14), రజకులు(12)వున్నారు. వెలమలు, విశ్వబ్రాహ్మణులు, వైశ్యులు, గౌడ్‌లు, కుమ్మరులు, ముస్లిం(బిసి)లు, ఎరుకలు, నాయిబ్రాహ్మణులు కలిపి 20కుటుంబాలు వున్నాయి. నాలుగు కుటుంబాల వివరాలు లేవు. స్త్రీ యాజమాన్యంలో 11 కుటుంబాలున్నాయి. ఉపాధుల పరంగా పరిశీలిస్తే, సాగుదారులు (120)67శాతం, వ్యవసాయ కూలీలు (37)21శాతం, వ్యవసాయేతర కార్మికులు, వృత్తిదారులు కలిపి ఏడు, పాలేర్లు నాలుగు, ప్రభుత్వ , ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు కలిపి ఎనిమిది, కాంట్రాక్టరు ఒక కుటుంబం వున్నాయి.

గ్రామంలో అక్షరాస్యత 53శాతంగా ఉంది. పురుషులలో 60శాతం, స్త్రీలలో 46శాతం అక్షరాస్యులున్నారు. దళితులలో 43శాతం, బిసిలలో 63శాతం, ఒసిలలో 74శాతం అక్షరాస్యత వుంది. పదవ తరగతి చదివినవారు ఒసిలలో 28శాతం, బిసిలలో 20శాతం ఉన్నారు. ఈ అంశంలో ఒసిలు దళితుల కంటే రెట్టింపుగా వున్నారు. ఇంటరు చదివినవారు ఒసిలలో బిసిల కంటే రెట్టింపు, ఎస్సీల కంటే 3 రెట్లు అధికంగా వున్నారు. భూమి ఎక్కువగా ఉండటం వల్లే ఒసి తరగతులు వున్నత విద్యలో ముందున్నారు.

జనాభాలో పనిచేయగల 16-60సం.లు వయసు గల శ్రామికులు 65శాతం వున్నారు. 16 నుండి 40 సంవత్సరాలు గల యువత 45శాతం వున్నారు. శ్రామికులలో సింహభాగం వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. కాంట్రాక్టు పద్ధతిపై కొందరు బయటి ప్రాంతాలకు వలసకూలీలుగా వెళుతున్నారు. గల్ఫ్‌దేశాలకు కొద్దిమంది వెళ్ళారు. వ్యవసాయేతర పనులకు వెళ్ళటం చాలా తక్కువగా వుంది. ఉపాధిపనులు పరిమితంగా వున్నాయి.

సామాజిక తరగతులలో ఆర్థిక తరగతులవారీ కుటుంబాలను పరిశీలిస్తే గ్రామంలో వున్న భూస్వామి అగ్రవర్ణానికి చెందినవాడు. 13 ధనికరైతు కుటుంబాలలో ఒసి ఐదుగురు, బిసిలు ఆరుగురు, దళితులలో రెండు కుటుంబాలున్నాయి. 24 మధ్యతరగతి కుటుంబాలలో, ఒసి ఆరు, బిసి 16, దళితులు రెండు వున్నాయి. 41మంది చిన్నరైతులలో, ఒసి ఎనిమిది, బిసి 21, ఎస్‌సి 12 వున్నాయి. 48మంది సన్నకారు రైతులలో నాలుగు ఒసి, బిసి 19, 25 దళిత కుటుంబాలున్నాయి. 33 వ్యవసాయకార్మికులలో, ఒసి నలుగురు, బిసిలు16, ఎస్‌సిలు 12 వున్నాయి. ఏడు వ్యవసాయేతర కార్మిక కుటుంబాలలో, బిసిలు రెండు, ఎస్‌సిలు ఐదు వున్నాయి. ఎనిమిది వ్యాపారులు, వుద్యోగుల కుటుంబాల్లో ఆరు బిసిలు, రెండు ఎస్‌సిలున్నారు.

స్వంతభూమి 756.5 యకరాలలో సాగునీటి వసతిగల భూమి మూడవ వంతు మాత్రమే. గ్రామంలోని భూమిగల కుటుంబాలలో పై స్థాయి ఐదుశాతం కుటుంబాలు అధీనంలో 32శాతం భూమి వుంది. దిగువ 60శాతం కుటుంబాలకు 20శాతం భూమి మాత్రమే వుంది. (24)13శాతం భూమిలేని కుటుంబాలున్నాయి.వాటిలో ఎస్‌సిలు ఆరుగురు, బిసిలు18 మంది వున్నారు. 11శాతం లోపు కుటుంబాలున్న భూస్వాములు, ధనిక రైతులూ కలసి 32శాతం భూమిపై ఆధిపత్యం వహిస్తున్నారు. 13శాతంగా వున్న మధ్యతరగతి రైతులకు 19శాతం భూమి వుంది. 50శాతంగా వున్న చిన్నకారు, సన్నకారురైతులకు 40శాతం భూమి వుంది. 17శాతంగా వున్న వ్యవసాయకార్మికులకు

## మధ్యతరగతి రైతులలో అంతరాలు

మధ్యతరగతి రైతులకున్న మొత్తం భూమి 53.5 ఎకరాల్లో 56శాతం భూమి ఒక ఎస్టీ, లంబాడ కులానికి చెందిన కుటుంబం చేతిలోనే ఉంది. మరో బిసి కురుమ కులానికి చెందిన కుటుంబం చేతిలో 19% భూమి ఉంది. ఈరెండు కుటుంబాల దగ్గరే మధ్యతరగతి రైతుల వద్ద ఉన్న స్వంతభూమిలో 75% భూమి ఉంది. మిగతావారిచేతిలో కేవలం 25శాతం మాత్రమే ఉంది. ఇతర రైతులు పంటలను కమిషన్ ఏజెంట్, వ్యాపారులకు అమ్ముకోగా, ఈ ఎస్టీరైతు మాత్రమే కోఆపరేటివ్ సోసైటీలో అమ్మారు. కురుమ కులానికి చెందిన రైతు పాలేరును పెట్టుకున్నారు. ఈ రెండు కుటుంబాలు అన్ని విషయాలలో పెద్దమనుషులుగా వ్యవహరిస్తూ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నాయి. ఈ రెండు కుటుంబాల నుండి పలుమార్లు సర్పంచ్‌గా ఎన్నికైనారు. లంబాడ కులానికి చెందిన కుటుంబంలో ప్రస్తుతం ఎంపిటిసి గా పనిచేస్తున్నారు. ఈ కుటుంబంలోనే అంగన్‌వాడిటీచర్, కండక్టర్ ఉద్యోగస్తులు ఉన్నారు. మిగతా మధ్యతరగతి రైతుకుటుంబాలలో ప్రభుత్వఉద్యోగులు, రాజకీయాలలో పాల్గొంటున్నవారు లేరు. ఒకవిధంగా వీరి లక్షణాల రీత్యా వీరు భూస్వాములే. మధ్యతరగతి రైతుల స్థిరాస్తులవిలువ రు. కోటి 78లక్షలు. అయితే దానిలో ఈ ఎస్టీ రైతు దగ్గరే 60శాతం ఉంది. ఈ వర్గపు సగటు ఆస్తులు రు.35లక్షల వరకు వున్నది. తలసరి,దినసరి ఆదాయం ఒక ఒసి రైతుది మాత్రమే రు.138లు ఉంది. ఇతర రైతులు ఇయన దరిదాపుల్లో కూడా లేరు.

## చిన్న రైతులు

ఈ తరగతి కుటుంబాలలో 8 చిన్నరైతులవి. వీటిలో రెండు బిసి, ఆరు ఎస్టీ, సామాజిక తరగతి చెందిన కుటుంబాలు ఉన్నాయి. వీరి మొత్తం స్వంతభూమి 33.5 ఎకరాలు. స్వంతభూమితోపాటు ఇద్దరు రైతులు 8 ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. కుటుంబాల జనాభా 45. వీరిలో 29 మంది శ్రమచేస్తున్నవారు ఉన్నారు.

**మొదటి కుటుంబం :** కుటుంబంలో ఇద్దరు కుమార్తెలు, కొడుకు సహా ఐదుగురు సభ్యులున్నారు. శ్రమ చేయగలిగే వారు ఇద్దరు. భార్య చదువుకోలేదు. పిల్లలు చిన్న వాళ్లు ఎస్టీ సామాజిక తరగతి, లంబాడ కులానికి చెందిన ఈ కుటుంబానికి బోరుబావిగల మూడు ఎకరాల స్వంతభూమి ఉంది. వారి స్వంత గ్రామంలో ఇల్లు అమ్ముకొని భూమిని కొనుకున్నాడు. వీరిది స్వంత గ్రామం వదిలిపెట్టి ఇక్కడ వచ్చి స్థిరపడ్డారు. ఒక్కటిన్నర

ఎకరం చొప్పున పత్తి, జొన్న పంటలు వేశాడు. దున్నడానికి యంత్రాలను ఉపయోగించారు. పత్తిసాగు ఖర్చు రు.18050లు. జొన్న సాగుఖర్చు రు.13130లు అయింది. ఎకరం జొన్న పంటకు రు॥8754లు, పత్తికి రు॥12034లు ఖర్చు అయ్యింది. మొత్తం ఖర్చు రు॥31180లు. దీనిలో ఉత్పాదకాలకు 35శాతం, కూలీలకు 42శాతం, యంత్రాలకు 23శాతం ఖర్చు పెట్టారు. పత్తి 8క్వింటాళ్ళు, జొన్న 15క్వింటాళ్ళు వ్యాపారికి అమ్మాడు. పత్తి క్వింటా రు.3200లకు, జొన్న క్వింటా రు.3200లకు అమ్మాడు. ఖర్చులు పోను పత్తిలో రు॥5750లు, జొన్నలో రు॥32370లు లాభం వచ్చింది. మొత్తంగా చూస్తే వ్యవసాయంలో రు॥38120లు లాభం వచ్చింది. కుటుంబ సభ్యులు వ్యవసాయ కూలీకి 5రోజులు వెళ్ళగా రు.1200ఆదాయం వచ్చింది. ఉపాధిపనికి యాభై రోజులకు గాను 5వేల ఆదాయం వచ్చింది. జొన్నలో 26 మంది కూలీలను వినియోగిస్తే 10, పత్తిలో 59 కూలీలను వినియోగిస్తే 11రోజులు కుటుంబసభ్యులు పనిచేశారు. మూడు ఎద్దులు, రెండు గేదెలు వున్నాయి. ఎద్దులు స్వంతంగా దున్నడానికి వాడుతారు. మొత్తం కుటుంబ ఆదాయం రు.45450లు తలసరి,దినసరి ఆదాయం రు॥25లు.

వీరికి రెండు గదుల స్వంతిళ్ళు వుంది. కట్టెలతో వంట చేస్తున్నారు. భూమి, ఇల్లు వంటి స్థిరాస్థుల విలువ రు॥11లక్షల 53వేలు. కుటుంబ వివాదాల కేసుల నిమిత్తం రెండు లక్షలు అప్పు చేశారు. రు॥2ల వడ్డీ కడుతున్నారు. సాంప్రదాయాలకు ఎక్కువనే ఖర్చు చేస్తున్నారు. మద్యం అలవాటు ఉంది. కుటుంబ సభ్యులందరికి కలిపి వైద్యానికి రు॥5000లు ఖర్చు అయ్యింది.

**రెండో కుటుంబం :** కుటుంబంలో ముగ్గురు కుమార్తెలతో కలిపి ఐదుగురు కుటుంబ సభ్యులున్నారు. శ్రమచేసేవారు ఇద్దరున్నారు. ముగ్గురు ఐదేళ్ళలోపువారే. దంపతులిద్దరు నిరక్షరాస్యులు. వ్యవసాయం, కూలీపనులు చేస్తారు. ఎస్టీ సామాజిక తరగతి, లంబాడ కులానికి చెందిన ఈ కుటుంబానికి ఆరెకరాల వర్షాధార భూమి వుంది. దీనిలో ఆరెకరం వారసత్వంగా వచ్చింది. ఐదున్నరెకరాలు గతంలో దీర్ఘకాలం పాలేరుగా వుండి మిగుల్చుకున్న డబ్బుతో కొనుగోలు చేశారు. మొక్కజొన్న, పత్తి పంటలను మూడేసి ఎకరాల్లో పండించారు. దున్నడం, గింజలు తీయడం, పత్తి కట్టె పీకడం పనులకు యంత్రాలను వాడారు. మూడెకరాల మొక్కజొన్నకు రు.27840లు ఖర్చు కాగా ఎకరానికి రు.9280లు ఖర్చు అయ్యింది. మూడెకరాల పత్తికి రు.65040లు ఖర్చు కాగా ఎకరం రు.21680లు ఖర్చు అయ్యింది. మొత్తం ఉత్పత్తి ఖర్చు రు.92880లు. దీనిలో ఉత్పాదకాలపై 54శాతం, కూలీలపై 34శాతం, యంత్రాలపై 12శాతం ఖర్చు చేశారు.

# వ్యవసాయేతర వృత్తులు

**వ్యాపారి కుటుంబం :** ఓసి (రెడ్డి) సామాజిక తరగతికి చెందిన ఈ కుటుంబంలో ముగ్గురు సభ్యులున్నారు. కుమారుడు చదువుతున్నాడు. అందరూ అక్షరాస్యులే. కుటుంబంలో ఒక్కరే పనిచేసే వారున్నారు. ఇంటి యజమాని పాక్షిక వికలాంగుడు. వ్యాపారం చేస్తాడు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి, ఇతర పంట ఉత్పత్తులు మార్కెట్‌కు పంపుతుంటాడు. వ్యాపారంలో సుమారు రు.93వేలు వరకు వస్తుందని తెలిపారు. స్వంత భూమి మూడెకరాలు వున్నది. ఎనిమిదేళ్ల క్రితమే రెండు ఎకరాలు కొనుగోలు చేశారు. మొత్తం భూమిని కౌలుకు ఇచ్చారు. కౌలు ఆదాయం రు.15వేలు వస్తుంది. అప్పుడప్పుడు వ్యవసాయేతర పనికి వెళ్లడం వల్ల రు.2వేలు, వికలాంగ పెన్షన్ రు.6వేలు వస్తోంది. మొత్తం కుటుంబ ఆదాయం రు.లక్ష 16వేలు. కుటుంబ తలసరి, దినసరి ఆదాయం రు.105లు. ఆచారాలకు కొద్దిగా ఖర్చుచేస్తున్నారు. మద్యం కోసం దాదాపు సంవత్సరానికి 36వేల వరకు ఖర్చు పెడుతున్నారు. వైద్యానికి స్వల్పంగా ఖర్చు వున్నప్పటికీ, కుమారుడు ప్రయివేటు విద్యాసంస్థలో చదువుకోవడం వల్ల దాదాపు ఒక లక్షవరకు ఖర్చు అవుతున్నదని చెప్పారు. స్వంత ఇళ్లు వున్నది. ఇళ్లు, భూమితో కలిపి స్థిరాస్థుల విలువ సుమారు రు.14లక్షల వరకు వున్నది. ఇతరత్రా చరాస్థులు కలుపుకొని మొత్తం ఆస్తుల విలువ రు.24.50లక్షల వరకు వున్నది.

**ఎలక్ట్రీషియన్ కుటుంబం :** ఈ కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు చిన్నపిల్లలతో మొత్తం నలుగురు సభ్యులున్నారు. కుటుంబ యజమాని 10వరకు చదువుకున్నాడు. బిసి (కమ్మరి) సామాజిక తరగతికి చెందిన ఈ కుటుంబానికి స్వంతభూమి లేదు. వ్యవసాయం చేయడం లేదు. ఇంటి యజమాని ఎలక్ట్రీషియన్ పని చేస్తారు. తండ్రి కూడా ఇదే వృత్తి చేశారు. ఎలక్ట్రీషియన్ పనిద్వారా సంవత్సరానికి రు.60వేల వరకు వస్తుంది. ఈ పనితో పాటుగా కూలి పనికి 15 రోజులు, నిర్మాణ పనులకు 150 రోజులు వెళ్లడం ద్వారా రు.31200ల ఆదాయం వచ్చింది. ఈ కుటుంబ ఆదాయం మొత్తం రు.91200లు. తలసరి, దినసరి ఆదాయం 62లు. గత 8ఏళ్లలో ప్రయివేటు చీటీలు కొంత అప్పుచేసి ఇంటిస్థలాన్ని కొనుగోలు చేశారు. ఇంకా అప్పులు వున్నాయి. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రు.17వేలు సహాయం అందించింది. కిడ్నీ రాళ్లు, ప్రసూతి వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రులకు దాదాపు రు.80వేలు ఖర్చు చేసినట్లు చెప్పారు. మద్యం

ఖర్చు వున్నది. సాంఘిక ఆచారాల ఖర్చులు తక్కువగా వున్నాయి. రెండు లక్షల వరకు అప్పువున్నది. రు.2ల వడ్డీ చెల్లిస్తున్నారు. ఇళ్లు, వాహనాలు, ఇతరత్రా ఆస్థుల విలువ మొత్తం రు.8లక్షల 50వేల వరకు వున్నది.

**కూలి కుటుంబం, పెన్షనర్ :** ఎస్సీ సామాజిక తరగతికి చెందిన ఈ కుటుంబంలో ఒక్కరే వున్నారు. వికలాంగుడు.10వ తరగతి చదువుకున్నాడు. పని చేస్తున్నచోట ప్రమాదానికి గురై వికలాంగుడయ్యాడు. వీరికి వారసత్వంగా వచ్చిన ఏడు కుంటల భూమి వున్నది. దీన్ని సెల్‌టవర్‌కు లీజుకు ఇచ్చాడు. సంవత్సరానికి రు.24వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయం చేయడంలేదు. కూలిపనికి అంటే చిన్నచిన్న పనులకు వెళ్తుంటాడు. 60 రోజులు పనిచేయడం వల్ల ఆరువేలు వచ్చింది. వికలాంగుల పెన్షన్ 6వేలు వస్తుంది. మొత్తంగా వీరికి ఆదాయం రు.36000లు. తలసరి, దినసరి ఆదాయం రు.99లు. ఆచారాలు, ఇతరత్రా ఖర్చులు లేదు. వైద్యం ఖర్చు చాలా స్వల్పం. స్వంత ఇల్లు వున్నది. ఇళ్లు, ఇతరత్రా ఆస్థుల విలువ మూడు లక్షల 16వేల రూపాయలు.

**ఆర్ఎంపి కుటుంబం :** ఈ కుటుంబంలో భార్యా,భర్తలు ఇద్దరు పిల్లలతో మొత్తం నలుగురు సభ్యులున్నారు. పనిచేస్తున్న వారు ఇద్దరు. అందరూ అక్షరాస్యులే. ఎస్సీ (మాదిగ) సామాజిక తరగతికి చెందిన కుటుంబానికి స్వంతిల్లు లేదు. వ్యవసాయం లేదు. తండ్రి హయాంలో వ్యవసాయం చేసేవారు. సుమారు మూడేళ్ల క్రితం వేరే గ్రామం నుండి ఈ గ్రామానికి వలస వచ్చారు. ఆర్ఎంపి డాక్టర్‌గా చేస్తున్నారు. సంవత్సరానికి దాదాపు రు.72వేలు ఆదాయం వస్తుందని చెప్పారు. ఇతరత్రా పనులు చేయడం లేదు. క్రిస్టియన్ సంప్రదాయాలను పాటిస్తున్నారు. చిన్న పిల్లలు కాబట్టి విద్యపై ఖర్చు లేదు. సంప్రదాయాలకు, వైద్యానికి ఖర్చులు నామమాత్రంగా పెట్టారు. కుటుంబ తలసరి, దినసరి రు.72లు. ఇళ్లు, భూమి లేవు కాబట్టి స్థిరాస్థులు లేవు. వాహనం, గృహోపకరణాలు ఇతరత్రా కలిపి మొత్తం రు.88వేలు విలువ కల్గివున్నది.

## తరగతుల మధ్య అంతరాలు

గ్రామంలో భూస్వాములు, ధనికరైతులు వున్నప్పటికీ నమూనా కుటుంబాల్లో ఆయా తరగతులు ఎంపిక కాలేదు. అందువల్ల మిగిలిన తరగతుల మధ్య వ్యత్యాసాలను, అంతరాలను పరిశీలిద్దాం. మధ్యతరగతిలో ఐదు కుటుంబాలు వున్నాయి. వాటిలో రెండు కుటుంబాలు ఈ సంవత్సరం వ్యవసాయంలో నష్టపోయాయి. అయినా ఆ కుటుంబాలు

# వెంకేపల్లి

**ప్రాథమిక పరిచయం :** దక్షిణ తెలంగాణ ప్రాంతములోని నలగొండ జిల్లా, నూతనకల్ మండల కేంద్రానికి 15కిలోమీటర్ల దూరంలో వెంకేపల్లి గ్రామము ఉన్నది. గ్రామానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాపేట సమీప పట్టణం. గ్రామములో హైస్కూలు, అంగన్‌వాడీ కేంద్రము, పంచాయితీ భవనము, చౌక ధరల దుఖాణము, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, గ్రామీణ రక్షిత మంచినీటి వసతులు ఉన్నాయి. మూడు దిక్కులా తారు రోడ్డుతో మెరుగైన అనుసంధానం కలిగి ఉంది. గ్రామములో 387 కుటుంబాల్లో 1363 జనాభా ఉన్నది. సామాజిక తరగతుల వారీ చూస్తే 170(44%) దళిత కుటుంబాలు, ఒక యస్.టి. కుటుంబము, 130(34%) వెనుకబడిన తరగతులకు చెందిన కుటుంబాలు, 85(22%) ఓసిలకు చెందిన కుటుంబాలు ఉన్నాయి. 99% కుటుంబాలు హిందువులు కాగా, మూడు కుటుంబాలు క్రిష్టియన్ మతస్తులు. గ్రామములో 61% అక్షరాస్యత ఉన్నది. పురుషుల అక్షరాస్యత 71%, స్త్రీల అక్షరాస్యత కేవలం 50% మాత్రమే. దళితుల్లో 54%, వెనుకబడిన తరగతుల్లో 61%, అగ్రకులాలకు చెందిన కులాల్లో అక్షరాస్యత 74%గా ఉన్నది. గ్రామములో ప్రాథమిక విద్యాస్థాయి వరకు చదువుకున్న జనాభా 15% ఉన్నారు. గ్రామములో 6 కుటుంబాలకు స్కూటర్లున్నాయి. 55 కుటుంబాలకు మోటారు సైకిళ్ళున్నాయి. అన్ని వర్గాల్లో కంటే ఎక్కువశాతం ధనిక రైతుల్లో 8 కుటుంబాలు (53%)కు మోటారుసైకిళ్ళున్నాయి. గ్రామములో సైకిళ్ళు130 కుటుంబాలకు ఉన్నాయి. ఆటోలు 18 కుటుంబాలకు, ట్రాక్టర్లు గ్రామములో 12 కుటుంబాలకున్నాయి. ఇద్దరు భూస్వాములకు, నలుగురు ధనిక రైతులకు, 2 మధ్యతరగతి

రైతులకు, మరో రెండు చిన్నకారు రైతులకు స్వంత ట్రాక్టర్లున్నాయి. ఒక కుటుంబానికి రైస్‌మిల్ ఉన్నది. 58% కుటుంబాలకు మాత్రమే టి.వి.లు, 72% కుటుంబాలకు సెల్‌ఫోన్ ఉన్నాయి. గ్రామములో 86% కుటుంబాలకు స్వంత ఇళ్ళున్నాయి. కాని 31% కుటుంబాలకు మాత్రమే పక్కా ఇళ్ళున్నాయి. 89% కుటుంబాలకు కరెంటు సౌకర్యము ఉన్నది. గ్రామములో 42% కుటుంబాలకు వంటగ్యాస్ సౌకర్యము ఉన్నది.

## వ్యవసాయం

ప్రధాన సాగునీటి వనరు బోర్లు. కందులు, పత్తి, పెసర, వరి, వేరుశనగ మామిడి ముఖ్యమైన పంటలుగా ఉన్నాయి. సర్వే సమయానికి గ్రామములో నమోదైన స్వంత సేద్యంలో ఉన్న భూమి 932 ఎకరాలు. కౌలు సేద్యంలో 140 ఎకరాలు నమోదైంది. వెరసి నికర సాగు భూమి 1004 ఎకరాలు. సాగునీటి వసతి గల భూమి 401.51 ఎకరాలు ఉన్నది. వర్షాధారభూమి 420.37 ఎకరాలు, ఇందులో బీడుభూమి 110.6 ఎకరాలు వున్నట్లుగా సర్వేలో వెల్లడైంది. మొత్తం కౌలుభూమి 140 ఎకరాలు ఉన్నది. గ్రామములో కౌలుసేద్యం చేస్తున్న కుటుంబాలు 40 ఉన్నాయి. మొత్తం భూమిలో కౌలుభూమి 15% ఉన్నది. భూస్వామి మరియు వ్యవసాయ కార్మికులకు చెందిన ఒక్క కుటుంబం కూడా కౌలుసేద్యం చేయడం లేదు. ధనిక రైతులు 28 % భూమిని, మధ్యతరగతి రైతులు 44 % భూమిని, చిన్నరైతులు 24% భూమిని కౌలుకు తీసుకుంటే మిగిలింది సన్నకారు రైతులు కౌలుకు చేస్తున్నారు.కౌలు సేద్యం చేస్తున్న నలభై కుటుంబాల్లో 19 దళిత కుటుంబాలు.

## సామాజిక తరగతుల వారీ భూ యాజమాన్యం

భూయాజమాన్యములో అంతరాలు గ్రామములో ఈ క్రింది విధంగా ఉన్నాయి. 252(65%) కుటుంబాలకు స్వంత భూమి ఉన్నది. 134 కుటుంబాలకు (35%) భూమిలేదు. మొత్తం 170 దళిత కుటుంబాలకు గాను 100(59%) కుటుంబాలకు స్వంతభూమి ఉండటం గమనించాల్సిన విషయం. వెనుకబడిన తరగతులలో 81 కుటుంబాల(62%)కు స్వంత భూమి ఉన్నది. అగ్రకులాలలో 70 కుటుంబాల (82%)కు స్వంత భూమి ఉన్నది. మొత్తం నమోదైన భూమిలో దళితుల చేతుల్లో 19 శాతం భూమి ఉంటే అగ్ర కులాల చేతుల్లో 50%, వెనుకబడిన తరగతులు 31% భూమి ఉంది. యస్.టి. కుటుంబానికి భూమిలేదు. ఎక్కువ భూమి వున్న మొదటి 5% కుటుంబాలకు

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Telangana+Pallelu

* * *